





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు
పల్నాడు

బుధవారం 3 సెప్టెంబర్ 2025 - పేజీలు 8





# జీరో దందా..

**జీరో దందా.. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదనకు ఇది ప్రధాన వ్యాపారం.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతోంది.. ఒకటని కాదు.. అన్ని రకాల వ్యాపారాల్లో జీరో దందా జోరుగా సాగుతోంది.. దీంతో ఏటా ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల గండి పడుతోంది.. పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయం అక్రమార్కుల జేబుల్లోకి చేరుతోంది.. ఉమ్మడి జిల్లాల నుండి వెళ్లే, ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాల్లోకి వచ్చే చాలా సరుకుకు వే బిల్లులే ఉండడం లేదు.. జీరో వ్యాపారంలో రాజస్థాన్ వ్యాపారులే అధికంగా ఉన్నారని సమాచారం.. దీంతో ఏడాదికి రూ.100 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని అంచనా..**

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో యదేచ్ఛగా జీరో వ్యాపారం
- పన్నుల ఎగనామంలో రాజస్థాన్ వ్యాపారులే అధికం..?
- వారిని చూసి స్థానిక వ్యాపారులది అదే తీరు
- ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల గండి
- దొంగ బంగారంలో దొరికితేనే దొంగలు.. లేదంటే దొరలే
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు

**నేటి దినపత్రిక సూర్య, పల్నాడు/ గుంటూరు ప్రతినిధి :**

ఏది కొన్నా.. కొనకున్నా నిత్యావసర సరుకులను రోజూ కొని తీరాల్సిందే. కానీ సరుకుల్లో నాణ్యతను చాలామంది తెలుసుకోలేరు.. నాణ్యత లేని జీరో అమ్మకాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. కొన్ని సరుకులకు మాత్రమే బిల్లులు చూపిస్తూ తమ జీరో దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రెండు, మూడో రకం సరుకులను అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.

**నో ఒరిజినల్ బిల్స్..**

చాలా మంది వినియోగదారులకు దుకాణదారులు సరుకుల విషయంలో జిఎస్టి తో కూడిన ఒరిజినల్ బిల్లులు ఇవ్వడం లేదు. రూ.కోట్లల్లో వ్యాపారం చేసేవారు రూ.వేలల్లో.. రూ.లక్షల్లో వ్యాపారం చేసే వారు రూ.వందల్లో మాత్రమే అమ్మకాలు చూపుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అటు ప్రభుత్వాన్ని.. ఇటు జనాలను మోసం చేస్తూ వ్యాపారాలు చేసే వారెక్కువయ్యారు. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో జీరో దందా కొనసాగు తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

**రాజస్థాన్ వ్యాపారుల నకిలీ దందా..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి రాజస్థాన్ వ్యాపారులు నకిలీ దందా చేస్తున్నారు. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్, శానిటేషన్, ప్లైవుడ్, బట్టల షాపులు, సెల్ ఫోన్ విడిభాగాలు తదితర వస్తువులను విక్రయిస్తున్నారు. ఈ దుకాణాల్లో కొనుగోలు చేసిన వినియోగదారులకు జీఎస్టీ బిల్లు దేవుడెరుగు కనీసం ఆ దుకాణాల పేరుతో బిల్లులు కూడా రాసి ఇవ్వడం లేదు. కేవలం తెల్ల కాగితంపై వినియోగదారులు తీసుకునే వస్తువులకు బిల్లు వేసి నగదు వసూలు చేస్తున్నారు.

**జీఎస్టీకి పూర్తి ఎగనామం..!**

పల్నాడు, గుంటూరు జిల్లాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న రాజస్థాన్ వ్యాపారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు ఎగనామం పెడుతున్నారు. ఢిల్లీ, ముంబాయి, ఇతర దేశాల నుంచి ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ వస్తువులను దిగుమతి చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. అయితే ఐదేళ్ల కింద ఇక్కడకు వచ్చిన రాజస్థాన్ వ్యాపారులు నకిలీ వస్తువులను విక్రయించి అత్యధికంగా అడ్డగోలుగా లాభాలు అర్జించి స్థానికంగా ఆస్తులు కూడబెట్టు కుంటున్నారు. ఒకవైపు నకిలీ వస్తువులు విక్రయిస్తూ.. మరోవైపు జీరో వ్యాపారం నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారు. అయినప్పటికీ ఈ వ్యాపారులపై చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యారు. వీరిని చూసి స్థానిక వ్యాపారులు కూడా అదే పంథాలో జీరో దందాను సాగిస్తున్నారు. ఈ వ్యవహారంపై దృష్టి సారించాల్సిన సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉండటంతో రాజస్థాన్ వ్యాపారులతో పాటు స్థానిక వ్యాపారులు కూడా రెచ్చిపోతున్నారు.

**దొంగ బంగారం..**

బంగారాన్ని అక్రమ మార్గాల్లో విక్రయించేవారు పెరిగిపోయారు. కొందరు ప్రభుత్వానికి సుంకం చెల్లించకుండా జీరో వ్యాపారం ద్వారా ప్రభుత్వ ఖనాజాకు గండి కొడుతున్నారు. ఓ రాష్ట్రం నుంచి మరో రాష్ట్రంలోని పట్టణం, నగరాలకు ముడి బంగారు బిస్కెట్లు

మిగతా 3వ పేజీలో





# జీవనోపాధిపై అధికారులు సహకరించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రణాళికలు సక్రమంగా అమలు కోసం డీఆర్డీడీఏ ను సమన్వయం చేసుకుంటూ సంబంధిత శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన డీఆర్డీఏ- వెలుగు ఆధ్వర్యంలో జీవనోపాదుల కార్యక్రమాలు లై వేలిహుడ్ ఆక్టివిటీస్) ప్రణాళిక అమలుపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అనేక పదకాల ద్వారా రాయితీతో కూడిన ఆర్థిక సహాయంను అందిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం లబీ పతీ దీదీ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం ఒన్ ఫ్యామిలీ, ఒన ఎంటర్ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయ సంఘాల్లోని మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సేవా, తయరీ రంగాల్లో వ్యాపార సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం

మిగతా 3వ పేజీలో

# ప్రజాసేవలో పునీతమవుతున్న జనసేనాని పవన్

- చేబ్రోలులో ఘనంగా జన్మదిన వేడుకలు
- భారీ కేక్ కట్ చేసి అభినందనలు తెలిపిన జనసైనికులు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ఒక సామాన్య కుటుంబంలో పుట్టి, పెరిగి, అగ్రశ్రేణి సినీ కథానాయకుడుగా చలనచిత్ర పరిశ్రమలో దేదీప్య మానంగా వెలుగొంది జనసేన పార్టీని స్థాపించి, నేడు రాష్ట్ర డిప్యూటీ సీఎం గాపవన్ కళ్యాణ్ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత గట్టుపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం రాత్రి మండల కేంద్రమైన చేబ్రోలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కాపు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమంతో పాటు, బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయమని వారు చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను ఆదరించి వారి అభ్యున్నతి కోసం పవన్ పలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వంలో

మిగతా 3వ పేజీలో

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా జి ఐ సి కాలనీ లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో గురజాల వై ఎస్ ఆర్ సి పి పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మాజీ డైరెక్టర్ కెబిఎస్ ప్రగతి పాల్గొని మహానేత డాక్టర్ వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కొబ్బరికాయలు కొట్టి, మహానేత చేసిన సంక్షేమాన్ని అభివృద్ధి ని కొనియాడారు ఈ కార్యక్రమంలో కర్రా ఇజ్రాయెల్ కోట చందు కలకండ సందీప్ సంపత్ అబ్రహాం సత్యానందం పేరెల్లి పిచ్చయ్య పురం పున్నయ్య దిబ్బయ్య ఏడుకొండలు వెంకటేశ్వర్లు మహాలక్ష్మమ్మ సువర్తమ్మ నివాళులు అర్పించారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్బంగా అన్నదానం



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు గ్రామంలోని గోగినేని భవాని కాంప్లెక్స్ నందు జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రత్తిపాడు లో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పవన్ కళ్యాణ్ బర్తడే కేకు కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తదనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మెరికెనపల్లి సాంబశివరావు, మాజీ జి డి సీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి డక్కుమల్ల భాగ్య రావు, రైతు నాయకుడు వై సుబ్బారావు, బిజెపి నాయకులు రమణారెడ్డి, కాసు పెంట రెడ్డి, ప్రత్తిపాడు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకాని సురేష్, తెలుగు యువత చిన్నం శ్రీకాంత్, నూతలపాటి త్రిలోక్ నాథ్, నిమ్మగడ్డవారిపాలెం సొసైటీ చైర్మన్ మల్లం రామకృష్ణ, తిమ్మాపురం ఎంపీటీసీ పాలేటి సాంబశివరావు, తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ మాకినేని జగన్, జనసేన నాయకులు మెరికనపల్లి వీరాంజనేయులు, మెరికనపల్లి శ్రీనివాసరావు, గోపి నాయుడు, చాగంటి శ్రీకాంత్, భాగం వెంకటేశ్వర్లు, బోలె ప్రవీణ్ కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## స్వామిత్వ కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎల్పిడిఓ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలో జరుగుతున్న స్వామిత్వ కార్యక్రమాన్ని మంగళవారం డిఎల్పి డి ఓ కుసుమ శ్రీదేవి పరిశీలించారు. మండలంలో రెండో విడత. రీ సర్వే గ్రామాలైన దుగ్గిరాల, ఈమని చిలువూరు, పెద కొండూరు వీర్లపాలెం మోరంపూడి, చుక్కపల్లి వారి పాలెం, గొడవర్రు గ్రామాల్లో సర్వేలను కొనసాగిస్తున్నా రన్నారు .గ్రామాల్లో ఉన్న పొలాలు ,ఇంటి స్థలాలు ,ఖాళీ స్థలాలపై సర్వే కొనసాగుతుందన్నారు .దీనిలో భాగంగా డీఎల్పిడిఓ పరిశీలన చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద, పంచాయతీ సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోరాటశీలి, మానవతా విలువలకు నిలువెత్తు రూపం పవన్ కల్యాణ్ : చీఫ్ విప్ జీవీ

– పవన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

– పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మొక్కలు నాటిన జీవీ, మక్కెన, జనసేన నాయకులు







**వినుకొండ మేజర్ న్యూస్ :** అసమాన పోరాటశీలి, మానతా విలువలకు నిలువెత్తు రూపం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని కొనియాడారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాజకీయాలు, సేవా కార్యక్రమాలతో అనుక్షణం ప్రజలకోసమే ఆలోచించే మంచి మనసున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో జనసేన నాయకులతో కలిసి జీవీ ఆంజనేయులు మొక్కలు నాటారు. కేక్ కట్ చేసి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ పవన్ లాంటి గొప్ప ఆశయాలున్న వ్యక్తికి దేవుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడన్నారు. రాష్ట్రం బావుండాలి, అభివృద్ధిలో ముందుకెళ్లాలనే ఒకేఒక్క ఆకాంక్షతో నాటి వైకాపా దుర్మార్గాలు, అరాచకాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచారని, అక్రమ కేసులతో చంద్ర బాబుని జైల్లో పెట్టినప్పుడు కూడా పొత్తుతో ప్రకటన, అద్భుత పోరాటం చేశారన్నారు. తలసేమి యావ్యాధి బాధితుల కోసం నారా భువనేశ్వరి ఓ కార్యక్రమం తలపెడితే రూ. 50లక్షలు విరాళంగా అందించి మానవత్వం చాటుకున్నారని.. అలానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ రాష్ట్రానికి ఎన్డీయేనే రక్షగా, దిక్సూచీగా తలచి సీఎం చంద్రబాబుకి కుడి భుజంగా పని చేస్తున్నారన్నారు.

పల్లెపండుగ పేరు మీద పంచాయతీరాజ్ మంత్రిగా తన బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తూ ఉపముఖ్యమంత్రి పదవికే వన్నెతెచ్చారని, ప్రజలు, రాష్ట్ర భవిష్యత్ కోసం అంకితభావంతో ఎన్డీయే కూటమి లక్ష్యాలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అంటేనే ప్రశ్నించే తత్వమని, రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన నిలబడ్డారని చెప్పారు. రాజధాని రైతులు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగితే ప్రభుత్వాలు ఏమైనా సరే ప్రశ్నించేవారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం ఇబ్బంది పడుతున్నప్పుడు బయటకు వచ్చి అనేకపోరాటాలతో అది ప్రజాస్వామ్య పాలనా? లేక రాక్షస పాలనా? అంటూ ప్రశ్నించారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తులో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనే మంచి ఆశయంతో కష్టకాలంలో అండగా నిలిచారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొనిజేటి నాగ శ్రీను రాయల్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న రంగాల్లో రాణిస్తున్న దంపతులు

– జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** లోక్ జనశక్తి పార్టీ( రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఒకరు తన రచనలతో ప్రజల్ని చైతన్యవంతులను చేయటం.. మరోకరు ఆరు పదుల వయస్సులో కూడా మాస్టర్ అథ్లెటిక్స్ లో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రచయిత్రి డాక్టర్ సరికొండ రమాదేవి, కురం శివరామ శేషయ్య లని లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లి జిల్లా కార్యాలయంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనపరుస్తున్న ఇరువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమాదేవి ఉపాధ్యాయులురాలుగా ఎంతో మందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది అనేక సేవల్లో మూడు డాక్టరేట్లతో పాటు రచయిత్రి గా 152 అవార్డులు ఇటీవల జిడుగు రామూర్తి పేరిట మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదగా తెలుగు కీర్తి అవార్డు తీసుకున్నారని ఆయన కొనియాడారు. అదేవిధంగా వయస్సు మీద పడుతున్నా అరు పదులలో కూడా శివరామ శేషయ్య మాస్టర్ అథ్లెటిక్స్ లో జాతి స్థాయిలో అనేక చోట్ల పాల్గొని అవార్డులు పొందారని చెప్పారు. ఇటీవల బెంగళూరు జరిగిన పోటీల్లో జాతీయ స్థాయిలో సిల్వర్ పతకం సాధించటంతో పాటు చెన్నైలో నవంబర్ జరిగే ఆసియా క్రీడలకు ఎంపికయ్యారని ఆయన చెప్పారు. ఇటువంటి వారిని పార్టీ ఆధ్వర్యంలో సన్మానించటం ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చందోలు



సత్యనారాయణ లు ఇటువంటి వారికీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారివంతు ప్రోత్సాహం అందిస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఇరువురిని పలువురు ఘనంగా సన్మానించి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని వారికి బహుకరించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, షేక్. సుభాని, సరికొండ శ్రీధర్, దుర్గారావు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

– జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**



సంకల్పాన్ని నెరవేర్చడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని నిర్మల్ హృదయలో అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర ఉ పాధ్యక్షులు, జనసేన నాయకులు, సెయింట్ లారెన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో రోగులకు, అనాధలకు పండ్లు, పోషక ఆహార వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన గాదే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేకల రవీంద్రబాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ యొక్క సంకల్ప బలం చాలా గొప్పదని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో గ్రామస్థాయిలో మరింత బలపరచాలని అటువంటి ఆలోచనకి మనమందరం పూర్తిగా సిద్ధంగా ఉందామని జన సైనికులకు ఆయన పిలుపునిచ్చారు. మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ ఒక సైదాంతిక ప్రాథమిక సూత్రాలతో ఆవిర్భవించిందనీ వాటికి కట్టుబడి జనసేన సైనికులు కార్యకర్తలు అందరూ రాత్రింబగళ్లు కష్టపడి పార్టీ యొక్క ఉనికిని, కాపాడుతూ లక్షలాది మందిని కీలక సభ్యత్వం ఏర్పాటు చేసినటువంటి ఘనత జన సైనికులదని అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ హృదయ్ కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు అడప మాణిక్యాలరావు, మధులాల్ కిషోర్, మెగాస్టార్ చిరంజీవి అభిమానులు రమేష్ మొహమాటం, జిడుతూరి సత్యం, శరత్, పత్తి భాస్కర్ రెడ్డి, మాధవరావు, శ్రీకర్, సాయి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్:** డార్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు .పేదలకు అన్నదానం కార్యక్రమం చేయటం జరిగింది . సంఘ అధ్యక్షులు అరే శివారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరికీ గుండెలో బతికే ఉన్నారని, వారి ఆశయాలను కొనసాగించాలని, ముఖ్యమంత్రి అంటే ఎలా ఉండాలో నేర్పిన వ్యక్తి అని కొని ఆడారు., సంఘం మాజీ ప్రెసిడెంట్ మూలే వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం చనిపోయిన వ్యక్తి నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది రాజశేఖర్ రెడ్డి అని, మాజీ యార్డు చైర్మన్ బాలిరెడ్డి మాట్లాడుతూ సమాజం లో ఇలాంటి మహనీయులు ఒక్కరే పుడతారు అని ప్రజలకోసం పుట్టి ప్రజలకోసమే చనిపోయిన వ్యక్తి అని వారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇప్పటికీ ఎప్పటికీ ఉంటాయని కొనియాడారు. ప్రముఖ లాయర్ చెన్న కేశవ రెడ్డి , మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎవరు ప్రవేశ పెట్టలేదని ఆ ఘనత వైయస్సార్ మాత్రమే దక్కుతుందని తెలపగా, మాజీ ఎంపీపీ ములకా రామతులసి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మహనీయులు మళ్ళీ పుట్టరు అని ప్రజలకోసం ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి అని కొనియాడారు . సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, ట్రెజరరు యారా%శీ% రామిరెడ్డి,ఎంపీపీ జయరాం రెడ్డి, డా. కిషోర్ రెడ్డి ,కొత్త కృష్ణారెడ్డి, మూలే బాల చేన్నా రెడ్డి, కేసరి ప్రకాష్ రెడ్డి, లాయర్ రమణా రెడ్డి, లాయర్ రామాంజిరెడ్డి, డా. శ్రీనివాస్ రెడ్డి,లాయర్ శివారెడ్డి , బిక్కం వెంకట నారాయణ రెడ్డి, జయకృష్ణ రెడ్డి..లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బెజ్జం వెంకటేశ్వర రెడ్డి, తుమ్మా రామకృష్ణా రెడ్డి , యాతకుంట రవీంద్ర రెడ్డి, యన్న సుబ్బారెడ్డి, నాసర్ రెడ్డి , కొండారెడ్డి, పుల్లారెడ్డి, మలపాటి కోటిరెడ్డి, ఎరుకల రెడ్డి, సంజీవరెడ్డి, యజ్ఞం రామిరెడ్డి,పాల్గొని నివాళులు అర్పించారు.

# బార్ అసోసియేషన్‌లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జన్మదిన బార్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించారు.వరగాని శివశంకర్ బాబు చౌదరి ఆధ్వర్యంలో ,లాయర్ నక్క రమణారావు సారథ్యంలోపవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఏజీపీ లాయర్ ముప్పాళ్ళ జ్ఞానేశ్వర రావు, ముఖ్యఅతిథిగా పాల్గొనగా,వినుకొండ మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ నక్క రమణారావు, జనసేన పార్టీనాయకులు మారెళ్ళసీతారామాంజనేయులు, భావన రామ్మోహన్ , కె.ఎస్.ఎం.వినాయుడు, గుర్రపు నాయుడుపాలెం సొసైటీ డైరెక్టర్ శ్రీకాంత్, యాదల వెంకటేష్, లాయర్ శివ నాయక్ లాయర్ హరి, నాయకులు పాల్గొన్నారు.





## ప్రజాసేవకు పాటుపడే పవన్ కళ్యాణ్

**వినుకొండ మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రజాసేవకు పాటుపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని నాయకులు కొనియాడారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ముందుగా వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తదుపరి మార్కాపురం రోడ్ లోని వంగవీటి రంగా విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని జీవి అన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జీజీహెచ్‌లో నకిలీ వైద్యురాలి హల్‌చల్





**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైశాలలో రక్షణ కరువైందని రోగులు వాపోతున్నారు. గతంలో ఎలుకుల బాధతో కొందరు, చిన్నపిల్లల అపహరణకు గురై మరి కొందరు బాధపడుతున్న నేపథ్యంలో, నకిలీవైదిరాల హల్చల్ దిగ్భ్రాంతికి గురిచేసింది. వైద్యులు ధరించే తెల్లకోటు, మెడలో స్టెతస్కోప్‌తో నకిలీ వైద్యురాలు గుంటూరు సర్వజనాసుపత్రిలో హల్‌చల్ చేసింది. గుంటూరు రూరల్ మండలం దాసరిపాలేనికి చెందిన దొడ్డా జ్యోతి సోమవారం సాయంత్రం ఆసుపత్రిలోని చిన్నపిల్లల విభాగానికి వైద్యురాలి వేషధారణలో వచ్చింది. అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్యంపై ఆరా తీస్తూ తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా, విధుల్లో ఉన్న వైద్య విద్యార్థులు గమనించి, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. వైద్యశాల అధికారుల ఆదేశాల మేరకు భద్రతా సిబ్బంది ఆమెను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆమెతో ఉన్న వంశీ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలో జీజీహెచ్‌లో చిన్నపిల్లల అపహరణ జరిగినందున.. ఆ దిశగా విచారణ చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ పోలీసులను కోరారు. వైద్య వృత్తిలోకి రావాలనే తన కోరిక నెరవేరనందున మానసిక ఒత్తిడితో ఆసుపత్రికి వచ్చినట్లు ఆమె తెలిపిందని వైద్యులు చెబుతున్నారు. గతంలో ఇదేవిధంగా వైద్యురాలి వేషధారణలో ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశానని జ్యోతి పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఇంతతంతో జరుగుతున్న వైద్యశాల అధికారులు ఏం చేస్తున్నారనే విషయంపై భలే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనా ఇటువంటి వాటిపై కట్టడి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రోగులు అంటున్నారు.

# యనమదలలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్:** మండలం లోని యనమదల గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పెంచిన అనంతరం ఆయన ప్రసంగించారు.అధికారం వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ చేసిన పంచాయతీ రాజ్ శాఖ ,పర్యావరణ శాఖ శాఖలలో తీసుకు వచ్చిన మార్పులను కొనియాడుతూ ప్రజలకు వివరించారు. అభిమానులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ ని ఆరదర్శంగా తీసుకుని ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు . కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సింగయ్య, గ్రామ అధ్యక్షులు గాజుల గోపి, కార్యదర్శులు జడల సురేష్, విగ్రహాల శివనాగేశ్వర రావు, కొనకంచి చెన్నకేశవులు, పెరికల శౌరి బాబు, కాటం శ్రీరామయ్య, కొమ్మిశెట్టి వెంకటేష్, కొట్నాల గోపి, షేక్ మన్సూర్ , సురేష్ ఇతర పార్టీ సభ్యులు, వీరమహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు



## జీరో దండా..

(మొదటి పేజీ తరువాయి)





(24 క్యారెట్ల గోల్డ్ బార్) ఎలాంటి బిల్లులు, సుంకం చెల్లించకుండా అక్రమ రవాణా చేయడం ఒక ఎత్తు అయితే.. ఆభరణాలు తయారీ చేసి విక్రయించినప్పుడు బిల్లులు ఇవ్వకుండా చిత్తు కాగితాలపై రాసిస్తూ జీవో దందాకు పాల్పడటం ఇంకో ఎత్తు. బంగారు వ్యాపారి ఒక ఏడాదిలో చేసే వ్యాపారంలో 30–40 శాతానికి మించి జీఎస్టీ లెక్కలు చూపడం లేదని ఓ వ్యాపారి పేర్కొనడం కొసమెరుపు.

## జీవనోపాధిపై అధికారులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నాయన్నారు. జిల్లాలో ముఖ్యంగా వ్యవసాయం, ఉద్యాన శాఖ, పశు సంశర్ధక శాఖ, పరిశ్రమల శాఖ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు, నాచురల్ పార్మింగ్ తదితర రంగాల్లో అవకాశం ఉన్నందున వీటిలో లాభదాయకమైన వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖల క్షేత్ర స్థాయి అధికారులు మహిళలను ప్రోత్సహించాలన్నారు. డీఆర్డీఏ లోని ఏపీవోలు, వీఏవోలు ప్రభుత్వ శాఖల్లో పరిశ్రమలు ఏర్పాటుకు అందిస్తున్న సహాయ, సహకారాలపై ఎస్ హెచ్ జీ మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రాజెక్ట్ ద్వారా ఎఫ్ పీ ఓ లు ఏర్పాటు చేసి క్లస్టర్ల లోను, పరిశ్రమల్లోను మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల వార్షిక ప్రణాళికల్లోను మహిళా పారిశ్రామిక వేత్తల ప్రోత్సహానికి అవసరమై లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అదిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బ్యాంకర్లు ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా ఎల్డీఎం, డీడీఎం నాబార్డు సహకారం అందించాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ శాఖలు వారి దగ్గర ఉన్న స్కీమ్స్, సబ్సిడీ స్కీమ్స్ పై అవగాహన కల్పిస్తే జీవనోపాదులు అందిపుచ్చుకుంటారని తెలిపారు. డీఆర్డీఏ ద్వారా జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళలు అందించిన ఆర్థిక సహాయంతో సైనిక సంక్షేమ నిధికి రూ.6,41,075 నిధులు అందించినందుకు జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి గుణశీల జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మిని, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మిని, ఏపీవోలను సర్టిఫికేట్, మెమొంటోలో ఘనంగా సన్మానించారు.సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం శరత్ బాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, డ్వామా పీడీ శంకర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీండ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి రమ్య, జిల్లా ఏపీఎంఐపీ పీడి వజ్రశ్రీ, ఏపీసీఎన్ఎఫ్ పీడీ రాజకుమారి, జిల్లా పశు సంవర్ధకశాఖ జెడీఏ సత్యనారాయణ, జిల్లా చేనేత, జాళి శాఖ డెవల్మెంట్ అధికారి శ్రీదర్ బాబు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు కె పద్మ, కార్యదర్శి గిరిజ,ఏపీఓలు, వీవోలు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో పునీతమవుతున్న జనసేనాని పవన్

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వాములు కావటం హర్షించదగ్గ విషయం అన్నారు. చేబ్రోలు మండల జనసైనికులు , కాపు యువత ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన కార్యకర్తలు నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు. సందర్భముగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను శ్రామికులుగా గౌరవించాలని సూచించిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. . అలాగే గ్రామ గ్రామాన పల్లె వెలుగు పేరుతో సిసి రోడ్ల నిర్మాణం కూటమి ప్రభుత్వ తొలినాళ్ళ అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా సూచిం చారని అన్నారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ద్వారా గోకులాల షెడ్ల నిర్మాణం లాంటి ప్రగతి చేసి రైతులకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తూ విప్లవాత్మకమైన మార్పులతో విజయపథంలో శాఖపర్యమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రతి పేదవాడి గుండు చప్పుడు పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి వర్యులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాత పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద భారీ కేక్ ను కట్ చేసి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి. రామాంజనేయులు ఆధ్వర్యంలో గుంటూరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో దూసుకు పోతుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని పవన్ కళ్యాణ్ చెప్పారని బూర్ల రామాంజనేయులు అన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. పత్తిపాడు నియోజకవర్గ ప్రజల తరపున టిడిపి పార్టీ తరపున పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రంలో అనేక వినూత్న కార్యక్రమాలు శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుల్లో మూడో వ్యక్తి అని బూర్ల కొనియాడారు. ప్రజల వద్దకు పాలన, డ్వాక్రా సంఘాలు, జన్మభూమి కమిటీ, ఫ్రీ సిలిండర్, తల్లికి వందనం లాంటి అనేక పథకాలకు రూపశిల్పి అని అన్నారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాస రావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానేత వైయస్ఆర్‌కు ఘననివాళులర్పించన సమన్వయకర్త డాక్టర్ గజ్జల







**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సుధీర్ భార్గవ రెడ్డి గారు ర్యాలీగా వెళ్లి 13వ వార్డులోని పార్కు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంధాలయం వద్ద, తాలూకా సెంటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అల్పాహార ప్రతి కార్యక్రమం నిర్వహించారు. అలానే రైల్వే గేట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే హక్కుల సాధన



**తెనాలి, మేజర్ న్యూస్ :**

ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు పి హెచ్సి ని మంగళవారం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి రమణతో కలిసి సందర్శించారు. ఆశ వర్కర్లతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతోనే ఆశ వర్కర్ల వేతనాలు పెంపు సాధ్యపడిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రాట్యూటీ చెల్లింపుకు ఆమోదించిన విషయాన్ని, దాని నిబంధనలను వివరించారు. అంతేకాకుండా ఈ ఆశ యాప్ ద్వారా ఆశ వర్కర్ల హాజరు నమోదు చేసుకోవచ్చని, ఆశా వర్కర్ పరిధిలో వివరాలను కూడా యాప్ లో నమోదు చేయవచ్చునని, ప్రత్యేకంగా రికార్డులు నిర్వహించాల్సిన అవసరం లేదని, ఈ మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశించినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా ఆశా వర్కర్లు నడుచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే యూనియన్ దృష్టికి తేవాలని చెప్పారు. దాదాపు ఆరేళ్ల క్రితం ఆశ వర్కర్ల వేతనాన్ని పెంచారని, ప్రస్తుతం నిత్యాసరాల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వారి వేతనాలు కనీసం రూ. 20వేలకు పెంచాలని, వారికి శాశ్వత ఉద్యోగులకు వర్తింపజేసే సాధారణ శలవులు, ప్రసూతి శలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం పెరిగిందన్నారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని, ఆశా వర్కర్లు సమిష్టి బాధ్యతతో సహకరించాలని, సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఆశ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కొలకలూరు పి హెచ్సి ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా ములక శివసాంబిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులుగా సుద్దపల్లి కవిత, వరలక్ష్మి, కోశాధికారి గా వీర రాఘవమ్మను ఎన్నుకున్నట్లు నేతాజీ వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలుపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో మెప్మా ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన "స్త్రీ శక్తి" ఉచిత బస్సు సౌకర్యం పథకం సూపర్ సక్సెస్ అయిందన్నారు. దీనిలో తమ వంతు గా సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయిలో మహిళలతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలు సభను జయప్రదం చేయాలని కోరారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పట్ల అన్ని ప్రాంతాల్లో ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తుందని, మెప్మా, వెలుగు సిబ్బంది ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అమలు తీసుకువెళ్లాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో రైతులతోపాటు మహిళలు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున వర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నియోజవర్గంలోని ప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి స్త్రీ శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు ఘన నివాళులు





**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** జన హృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు. మంగళవారం వై ఎస్ ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు ఏస్సీ కాలనీలో ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్బంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బలసాని కిరణ్ కుమార్ తల్లి, వైసీపీ సీనియర్ నాయకురాలు బలసాని మణిమ్మ చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి పాలన లో అందరికి మంచి జరిగిందని, రైతులకు రుణ మాఫీ చేసారని, ఆరోగ్య శ్రీ ద్వారా అనేక మంది పేదలకు ఉచిత అపరషన్స్ చేయించి వారి ప్రాణాలను కాపాడరని అటువంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరం అని ఆమె అన్నారు. అయన అడుగుజాడల్లో నడుస్తున్న అయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మనమందరం అండగా ఉండాలని, రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డిని మరలా మనం అధికారంలోకి తీసుకువచ్చి, అయన ను ముఖ్యమంత్రి గా చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని ఆమె తెలియజేసారు. పార్టీ లో చిన్న చిన్న గొడవలను మర్చిపోయి అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం 100 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ పార్టీ యువ నాయకులు బలసాని కౌశిక్ కిరణ్, మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీరా, నాయకులు దాసరి పద్మారావు, దివ్వి నాగయ్య, దివ్వి రాంబాబు, చెరుకూరి సాంబశివరావు, కమ్మ సాంబశివ రావు, సాతులూరి సురేష్, జె దానమ్మ, సీహెచ్ నరసింహారావు, చింతా శ్రీను, కూనిశెట్టి సాయి ప్రసాద్, గేరా గణేష్, అల్లడి వెంకటేశ్వర్లు, కట్టా సునీల్, ఎమ్ విజయ్, రవి, పార్టీ నాయకులు కార్యకర్తలు, వై ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి




**తెనాలి :** గర్భిణీ స్త్రీలు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్ధములను తీసుకొవాదం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మిస్తారని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. స్థానిక నందులపేట లోని ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పాలు, కోడిగుడ్లు, పప్పు ధాన్యాలు తదితర ఆహార పదార్థాలతోనే మంచి పోషకాహార విలువలను గర్భిణీ స్త్రీలు తీసుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఇచ్చే పోషకాహారాన్ని గర్భిణీ స్త్రీలు తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే కాక పుట్టిన బిడ్డకు పాలు కూడా సమకూరుతాయని అన్నారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా నీటి నిల్వలను లేకుండా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తప్పక పరిశీలించి వాటిని నిర్మూలించే విధంగా చర్యలు గైకొనాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి మాట్లాడుతూ ఋతువులలో వచ్చే కీటక జనిత వ్యాధులపై క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు విస్తృతంగా ఆరోగ్య అవగాహన కలిగించాలన్నారు.

కార్యక్రమంలో డిపిఎమ్ఓ జంగం శ్యామ్, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, ఏఎన్ఎంలు నాగేశ్వరమ్మ, సుమతి, కొండమ్మ, చంద్రమ్మ, మలేరియా హెల్త్ అసిస్టెంట్ ఆలా వేణుగోపాల్, సంకా శరత్ బాబు, ఆశా కార్యకర్తలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు దుర్గి మండలంలో సందడి



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులు అందరూ కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ రాజకీయ జీవన ప్రయాణం, ప్రజా సేవా తపన, సాధారణ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ధైర్యసాహసాలను ప్రస్తావించారు. ఆయన నిరాడంబరత, పారదర్శకతతో ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేశారు. తదుపరి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఒక కొత్త దిశ చూపిస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలను ప్రజా సేవగా భావించి ప్రతి వర్గం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన దీర్ఘాయుష్మంతుడై రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవ చేయాలని కోరుకున్నారు. అనంతరం దుర్గి టిడిపి నాయకులు సింగ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎప్పుడూ బలహీన వర్గాల పక్షాన నిలుస్తారని, ఆయన మాటల్లో ఉన్న నిజాయితీ, పనిలో ఉన్న నిబద్ధత వల్లే ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఆయనకు మరింత శక్తి, ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, టిడిపి నాయకులు సింగ్ నాగేశ్వర రావు, జనసేన పార్టీ దుర్గి రుద్రాల రవి,మరియు కూటమి నాయకులు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెనాలిలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





**తెనాలి, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు తెనాలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పవన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు మంత్రి మనోహర్ చేతులమీదుగా దుప్పట్లు, పండ్లు ల్, బ్రెడ్ అందజేశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య మంత్రి నాదెండ్ల కేక్ కట్ చేసారు. మండల పరిధిలోని సోమసుందర పాలెంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన జెండాను మనోహర్ ఆవిష్కరించారు. కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సబ్ రిజిస్టార్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ నూతన మాచర్ల సబ్ రిజిస్టర్ గా వచ్చిన శ్రీరామ మనోహర్ ను రిజిస్టార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ తో పాటు సబ్ రిజిస్టర్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు హౌసింగ్ బోర్డ్ నందు ఎస్.ఆర్.కె యూత్ వారి నాల్గవ గణపతి మహోత్సవాలు

**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :**



గుంటూరు హౌసింగ్ బోర్డ్ నందు సీనియర్ జర్నలిస్ట్ చెవుల.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎస్.ఆర్.కె యూత్ వారి నాలుగవ గణపతి మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గణపతి మహోత్సవాల సందర్భంగా 2000 వేల మందికి పైగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నాలుగవ గణపతి మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, నాలుగవ తేదీ గురువారం లడ్డు వేలం పాట కార్యక్రమం, అనంతరం స్వామి వారి ఊరేగింపు మరియు నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ:సంతోషాలతో మంచిగా ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం పగడాల సుబ్బారెడ్డి,అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మామిడి రాము,ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఎం. లక్ష్మణ్, చెవుల. నాగరాజు, ఓం కార్, నాగుర్,పోత్తూరీ చైతన్య, చెవుల రామోజీ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెడ్ల సంఘం ట్రాన్స్ ఫారం సెంటర్ లో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వంగా నవీన్ రెడ్డి , వంగా సీతారామిరెడ్డి , కొండా కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లచెరువులో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**గుంటూరు మేజర్ న్యూస్ :**



గుంటూరు నల్లచెరువు 14 వ లైన్ నందు జనసేన నాయకులు వెంకట బద్రి పవన్ యూత్ అద్వర్యం లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిపారు. మాజీ శాసనసభ్యులు, జనసేన నాయకులు కిలారి వెంకట రోశయ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చిలువూరు ,దుగ్గిరాల గ్రామాల్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ .సలీం ,కాపు సంఘం జిల్లా చైర్మన్ ఆర్. హనుమంతరావు ,పార్టీ సీనియర్ నాయకురాలు నెమలికంటి ఆదెమ్మ ,తాడేపల్లి టౌన్ అధ్యక్షులు శామ్యూల్,మండల అధ్యక్షులు పి . శుభాని, నియోజకవర్గ మహిళా నాయకురాలు షేక్ . మున్ని,సీనియర్ నాయకులు వెంకటస్వామి, మైనార్టీ నాయకులు షేక్ . యూ. సుఫ్ ,బాబు, పార్టీ ప్రెసిడెంట్ కొప్పాల కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ గండికోట వెంకయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** హెూలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూలు లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్ ) ప్రోగ్రాం ని నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ అలవర్చాలని సూచించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించి రాష్ట్ర, జాతీయ పర్యావరణ ప్రచారాల్లో విద్యార్థులను భాగస్వామ్యులను చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.... ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. ఆనంద్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ విజయ సారథి పాల్గొని ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్లానెట్ సేవియర్ బ్యాడ్జిలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ వావ్ టీమ్ ఎన్విరాన్ ఎగ్జిక్యూటివ్స్ రియాజ్, హాజరీ షఫీ, వై. అశోక్, పి. కృష్ణ సౌజన్య ఓ. రాజయ్య, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హెూలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ సునీత కుమారి, సిస్టర్ సుశీల కి, స్కూల్ యాజమాన్యానికి ఐటిసి వావ్ టీం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదల పక్షపాతి డాక్టర్ వైఎస్సార్

**తెనాలి, మేజర్ న్యూస్ :** పేదల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను ఆయన కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్, ఓబిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుర్రపు ద్వారక శ్రీనివాస్, తెనాలి మండల ప్రెసిడెంట్ మల్లవరపు ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ మాదాల పూర్ణచంద్ర రావు, పెనుకొండ శివకుమార్, పెల్లి ప్రభాకర్, రమేష్ స్టీవెన్ బాబు శంకర్రావు అయ్యప్ప కోటేశ్వరావు సుబ్బారావు అనిల్ కార్తీక్ కృష్ణ మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



## 16 ఏళ్లు గడిచాయి... కానీ వైఎస్సార్ జ్ఞాపకం ఎప్పటికీ చెరగదు

**– డా. అశోక్ కుమార్ చింతలపూడి**







**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి వృద్ధాశ్రమంలో మహానేత మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2009 సెప్టెంబర్ 2న ఆకాశంలో కలిసిపోయిన ఆ మహానాయకుడు ఈ రోజు కూడా కోట్ల హృదయాల్లో సజీవంగా ఉన్నారు. ఎందుకంటే ఆయన పాలన అంటే కేవలం అధికారం కాదు ప్రజల బతుకుల పట్ల మమకారం అని రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డా" అశోక్ కుమార్ అన్నారు.


**దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు..**

ఉచిత కరెంట్ , రుణమాఫీ , జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల కల , ఆరోగ్యశ్రీ ,108 , 104 వంటి ఎన్నో సేవలు వెలకట్టలేనివి అని గుర్తు చేశారు. కార్యక్రమం అనంతరం ఆశ్రమం సిబ్బంది డా అశోక్ కి చిరు సత్కారం నిర్వహించారు. ఈ క్రమంలో ఎం డి అలీమ్, షేక్ ధనీఫ్, శ్రీదర్, చల్లా లతీబు, చల్లా సైదులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా జీవించే ఉంటారు

**– 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి**

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** పేదల పెన్నిధి, రైతు బాంధవుడు, జలయజ్ఞం సృష్టికర్త, సంక్షేమాంధ్ర సారధి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని. 28 వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం 28 వ డివిజన్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం లు హాజరయ్యి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, మాట్లాడుతూ.. పేదల తలరాతను మార్చిన విధాత, చరిత్రలో విన్న రామరాజ్యాన్ని కళ్ళముందు చూపించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, అని కొనియాడారు. టిడిపి నాయకులు వైయస్సార్ విగ్రహాలను తొలగించటం బాధాకరమన్నారు. మంచి చేసిన ప్రతి మహనీయుడిని స్మరించుకునే తెలుగు జాతి మనది అని అన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ రాబోయే తరాలకు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా ఉండాలని 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మంచి మనిషి మహోన్నతుడైన వైయస్సార్ ఆశయ సాధన కోసం వారి అభిమానులు కాంగ్రెస్ వాదులంతా కూడా ఏకతాటిపైకి వచ్చి రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయాలని తన తుది శ్వాస వరకు ఆకాంక్షించారు. ఇందిరా గాంధీ లాగే సంక్షేమాన్ని పేద ప్రజలకు అందించేందుకు వైయస్సార్ ఎంతో ప్రయాసపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కి దక్కుతుందని వైఎస్సార్ సిపి కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఓవర్ బ్రిడ్జి వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వై ఎస్సార్ చిరస్థాయిగా నిలిచారన్నారు. పేదలకు వైద్యం చేరువ చేసేందుకు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం ద్వారా అనేక మంది ఉన్నత చదువులు అభ్యసించడానికి కృషిచేసిన మహనీయుడు అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగు, తాగు నీరు అందించాలని అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్, కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ దూదేకుల కాసిం సైదా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దూదేకుల కాసింబి ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ పేద ప్రజల కోసం విలాసవంతమైన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేసి ఎన్నో అవమానాలు భరించారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా భారత దేశ చరిత్ర లోనే 100 శాతం విజయం సాధించి నిజాయితీకి ఉన్న పవర్ చూపించి సామాన్యులను రాజకీయాల వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపోరాటం చేసేలా రాజకీయ నాయకులుగా తీర్చిదిద్ది, కూటమి అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించిన నేత పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, జనసేన అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం మండలం లోని పలు గ్రామాలతోపాటు తుర్కపాలెం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు వృద్ధులకి దుప్పట్లు పంపిణీ చేశారు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచవరం మేజర్ గ్రామపంచాయతీలో డీజేతో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. తురకపాలెం కార్యక్రమంలో షేక్ జమాల్ షేక్ జానీ భాష షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల హృదయాలలో చెరగని జ్ఞాపకం

- **ఆరోగ్యశ్రీ పథకం ప్రతి ఒక్కరి చిరునవ్వులో కలకాలం నిలిచేది**
- **వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చిన నాయకుడు**
- **మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమే ఎరుగని అజేయుడు... డాక్టర్ వైయస్సార్**
- **డాక్టర్ వైయస్సార్ కు ఘనంగా నివాళులర్పించిన కొత్తమాసు శివ,గుండా సురేష్**
- **ఘనంగా డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలు**

**వినుకొండ మేజర్ న్యూస్ :**

వినుకొండ సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయం నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వినుకొండ పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కొత్తమాసు శివ,యువ నాయకులు గుండా సురేష్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తమాసు శివ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ఆర్ ఐదేళ్ల మూడు నెలలపాటు మాత్రమే పని చేశారని,కానీ.. ఆ కొద్ది కాలంలోనే పాలకుడికి మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో చేతల్లో చూపించారని, సమగ్రాభివృద్ధివైపు ఎలా పరుగులెత్తించవచ్చో దేశానికే చాటిచెప్పిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. పంట పండినా.. ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద బిడ్డలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత కొలువులకు చేర్చారని, ఆరోగ్యశ్రీతో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని నిరుపేదల చెంతకు తెచ్చి ప్రజారోగ్యానికి భరోసా నిచ్చారని, ముందుచూపు, చకచకా అభివృద్ధితో ఆర్థిక మాంద్యం ముప్పును ఎలా అధిగమించాలో చాటిచెప్పిన వ్యక్తి సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచారని పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన ఆ వైతాళికుడే మహానేత వైయస్ రాజశేఖరరెడ్డని, మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమే ఎరుగని అజేయుడని, వైయస్ఆర్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుందని నమస్తే అక్కయ్యా.. నమస్తే చెల్లెమ్మా.. నమస్తే తమ్ముడూ.. అని ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని అందుకే ఆ మహానేత చిరస్మరణీయుడని అన్నారు.



# ఓబులనాయుడుపాలెంలో పవన్ పుట్టినరోజు వేడుకలు



**ఓబులనాయుడుపాలెం(గుంటూరు రూరల్), మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు ఓబులనాయుడుపాలెం గ్రామంలో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చింతా సాంబశివరావు (శివ) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నాయకులు తాడిశెట్టి మురళి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జాగృతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యర్యంలో ఉచిత వైద్య శిబిరాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు టిడిపి నాయకులు మురళి, జనసేన నాయకులు చింతా శివ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చింతా సుబ్బారావు తదితరులు ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మాచర్ల మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం మాచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకుడు బత్తుల బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు పార్టీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం పార్క్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన బత్తుల బాబురావు, బుసా రామాంజనేయులు డిప్యూ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన కేకు ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు అయినా బత్తుల బాబురావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని రాబోవు రోజుల్లో పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆ తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయగా, పార్టీ నాయకులు ఐ నేత్రదానం కోసం తమ పేర్లు నమోదు చేసుకుని మానవతా విలువలను చాటుకున్నారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## వై.యస్.రాజశేఖర్ రెడ్డితో అమరులైన సుబ్రహ్మణ్యం IAS, జాన్ వెస్లీ IPS వారి సంతాప సభ



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్"వై. యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనతోపాటు అసువులు బాసిన ఎస్సీ అధికారులైన సుబ్రహ్మణ్యం (ఐఏఎస్),జాన్ వెస్లీ (ఐపీఎస్) వారి సంతాప సభ మంగళవారం డాక్టర్"బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. సంతాప సభకు ముఖ్యఅతిథిగా విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్జీ. విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి గారితో చనిపోయింది ఎస్సీ అధికారులు కాబట్టి వారిద్దరికీ ప్రాధాన్యత ఇవ్వకుండా చావు కూడా కులాన్ని అంటగట్టిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ లిటరేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల విల్సన్,భీమ్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, మాలమహానాడు కార్యదర్శి బత్తుల అనిల్,డాక్టర్" ముకిరి సుధా,భీమ్ భారతి నగర్ కార్యదర్శి రావినూతల కమల కుమారి,సముద్రాల కోటేశ్వరరావు,దాసరి ప్రవీణ్ భారత్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మంచిర్యాల జోసెఫ్,కడిగిరి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**లాలుపురం (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు లాలుపురం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. కాటూరి శ్రీనివాసరావు మాస్టారు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కుట్టు మిషన్ నేర్చుకునేందుకు వచ్చిన వీర మహిళలకు జాకెట్టు ముక్కలను తాంబూలంతో కలిపి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల నూతన తహాశీల్దారుగా ఎన్. దుర్గేష్ నియామకం



**గురజాల మేజర్ న్యూస్ :**
గురజాల మండలం నూతన తహశీల్దారుగా ఎన్. దుర్గేష్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాజుపాలెం తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించి సాధారణ బదిలీపై సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. ఇప్పటివరకు ఇన్ చార్జ్ బాధ్యతలను దాచేపల్లి తహశీల్దార్ జి. శ్రీనివాసు నిర్వహించారు. గత తహసీల్దార్ వై వి బి. కుటుంబరావు సస్పెండ్ అవ్వడం జరిగింది అని చెప్పారు.

## ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా జీవించే ఉంటారు వైయస్సార్

**– అంబటి మురళీకృష్ణ**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పేదల పెన్నిధి, రైతు బాంధవుడు, జలయజ్ఞం సృష్టికర్త, సంక్షేమాంధ్ర సారధి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పెదకాకాని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వెనిగండ్ల గ్రామంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## రేవేంద్రపాడులో రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామములో మంగళవారం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ స్మార్ట్ కారులను పంపిణీ చేశారు. దుగ్గిరాల మండలంలో మొత్తం 20వేల 64 కార్డులు ఉన్నట్లు అధికారులు తెలిపారు .గ్రామంలోని కార్డుదారులకు నూతన స్మార్ట్ కార్డులను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, ఉన్న ఝాన్సీ రాణి ,తహసిల్దార్ ఐ. సునీత ,కే. సం నేని శ్రీ అనిత ,ఎంపిటిసి కొప్పుల మధుబాబు ,నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు, కె . జస్వంత్, కే. నాగమల్లేశ్వరరావు, ఇజ్జి గాని శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, డీలర్ పి . రోజారమణి, గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గురజాల లో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్ :** ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా గురజాల రంగా సెంటర్ కాపు యువసేన ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలను వేగవంతం చేయడంపై పారిశ్రామికవేత్తల సమావేశం



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల స్థాపన ను వేగవంతం చేయడంపై పారిశ్రామికవేత్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడి జే వి ఎస్ ఆర్ కె వి ప్రసాద్ ,ఎంపీపీ షేక్ జబీన్ ,ఇంచార్జ్ ఎంపీడీవో వి. చంద్రమోహన్, పరిశ్రమల శాఖ ఐసిఓ నాగేంద్రబాబు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు. మొత్తం వందమంది పైగా పారిశ్రామికవేత్తలు నమోదు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## తురకపాలెంలో పవన్ పుట్టినరోజు వేడుక



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి తొలుత గ్రామ సర్పంచ్ డబ్బురి సూర్య ప్రకాశరావుకు తినిపించారు. జనసేన పార్టీ స్థాపించి.. పవన్ కళ్యాణ్ పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిని చేరుకున్న గణపయ్య



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. భక్తిశ్రద్ధలతో ఇంటింటా, గ్రామాల వారీగా ప్రతిష్ఠించిన గణపయ్య విగ్రహాలను మంగళవారం ఊరేగింపుగా తీసుకువచ్చి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. డప్పులు, బజాలు, డీజేలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ భక్తులు గణపయ్యను గంగమ్మ ఒడికి తీసుకువచ్చారు. గణపతి బప్పా మోరియా వచ్చే సంవత్సరానికి లౌకర్యం అంటూ భక్తుల నినాదాలతో ప్రాంతం అంతా మార్మోగిపోయింది. నిమజ్జనం సందర్భంగా పోలీసులు కఠిన భద్రతా ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని గణపయ్యకు వీడ్కోలు పలికారు.

# పి ఫోర్ లో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి

**– ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**



**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :**
రాష్ట్రవ్యాప్తంగా పి ఫోర్ లో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఎం పద్మజ మంగళవారం గుంటూరులోని కన్నా నివాసంలో పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ప్రవాస గ్రామస్తులు (ఎన్. ఆర్. వి), ప్రవాస ఆంధ్రులు, పారిశ్రామికవేత్తలు ఉద్యోగులు తమ స్వగ్రామలలో పి ఫోర్ లో గ్రంథాలయాలను స్థాపించి జన్మభూమి రుణం తీర్చుకోవాలని చెప్పారు.. గ్రంథాలయాలు అభివృద్ధి చెందితే క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో హై స్కూల్స్, అన్ని గ్రామాలలో గ్రంథాలయాలను స్థాపించడానికి కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా డైరెక్టర్ పద్మజను కన్నా శాలువా కప్పి సత్కరించారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారీ వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..
వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి పురస్కరించుకొని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక లింగంగుంట్ల లోని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు అనంతరం వందలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పట్టణంలోని అన్ని వార్డులలో ఉన్న సుమారు 15 విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నరసరావుపేట నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు చేసిన మంచి పనులు ఎప్పటికీ చిరస్థాయిగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని ముఖ్యంగా ఆయన అమలు చేసిన ఆరోగ్యశ్రీ ,ఫీజు రియంబర్స్మెంట్ ,జలయజ్ఞం, ఉచిత విద్యుత్ , పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేశాయని పరిపాలన అంటే ఇలా ఉండాలని చూపించి పాలకులకు ఆదర్శప్రాయంగా నిలిచిన వ్యక్తి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి పేదవాడికి కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా గుండె ఆపరేషన్ మరియు ఇతర ఆపరేషన్లు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారి ఇంటిలో పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారని, ఆయన అమలు చేసిన పథకాల వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లలో అనేకమంది పిల్లలు ఉన్నత స్థానాలు అలంకరించారని ఆయన స్ఫూర్తితో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక మంచి కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో అమలు చేశారని, తిరిగి అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించడానికి 2029 లో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని తిరిగి ముఖ్యమంత్రిగా అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే YSR ఆశయం

**– రాజశేఖర్ రెడ్డికి నిజమైన వారసురాలు వైయస్ షర్మిల మాత్రమే**



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :** మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ YS రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చే నిజమైన వారసురాలు YS షర్మిలా రెడ్డి మాత్రమేనని, ఈరోజు YS ఆత్మ పైనుంచి జగన్ ను చూసి ఎంతో క్షోభిస్తోందని,కాంగ్రెస్ పార్టీని YSR బొమ్మని చూపించి దళితులను, ముస్లిములను బడుగు,బలహీన వర్గాలను మోసం చేసిన జగన్ ఒకసారి ముఖ్యమంత్రి అ–య్యారని,ఇక ప్రజలను అస్తమాను మోసం చేయలేడని విజయ్ అన్నారు. ఇప్పటికైనా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్ అయితే ఉపారాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి అభ్యర్థి బలపరిచిన వ్యక్తికి ఓట్లు వేసి తన వారసత్వాన్ని నిరూపించుకోవాలని, తుమ్మితే ఉడిపోయే ముక్కులాంటి స్నేహం ఎంతకాలం చేస్తావని, మహారాష్ట్రలో శివసేన కన్నా బిజెపికి మిత్రుడవేమి కాదని,బీజేపీని నమ్మినందుకు అక్కడ ఏలాంటి గతి పట్టిందో చూసుకోవాలని హితవుపలికారు. వోట్ చోరీ గురించి రాహుల్ గాంధీని విమర్శించే జగన్ దమ్ముంటే బీజేపీని గాని ఎలక్షన్ కమిషన్ ని గాని ప్రశ్నించకపోవడం గురించి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని విజయ్ అన్నారు. బీజేపీ భావజాలాంతో నడిచే వైసీపీ పార్టీకి రాష్ట్రంలో ఇక నూకలు చెల్లాయని ఇక రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ mla లింగంశెట్టి ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఆఫీస్ అడ్మిన్ బిళ్ళా సునీల్, పశ్చిమ నియోజకవర్గం కోర్డినేటర్ , రచకొండ జాన్ బాబు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ్ కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బోట్ల బ్రాహ్మయయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబిలుల్ల, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సుధీర్, అసంగీత కార్మికుల జిల్లా అధ్యక్షులు షైక్ బాషా, ట్రేడ్ యూనియన్ నాయకులు, షైక్ నాగూర్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షైక్ ఇంటియాజ్, తుల్లూరు SC సెల్ మండలం అధ్యక్షులు కాకాని నాగేశ్వరావు, Sk ఖాదర్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## జగన్‌కి ఏమాత్రం

# ధైర్యం, కనీసబాధ్యత ఉన్నా అసెంబ్లీకి రావాలి : జీవీ

**– ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్‌కు సమాధానం చెప్పాలి : చీఫ్ విప్ జీవీ**

**వినుకొండ మేజర్ న్యూస్ :** వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ఏమాత్రం ధైర్యం, కనీస బాధ్యత ఉన్నా త్వరలో జరిగే శాసనసభ సమావేశాలకు రావా లని, సీఎం చంద్రబాబు సవాల్‌కు సమాధానాలు చెప్పాలన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజాస్వామ్యంలో ఎంతో నమ్మకంతో ప్రజలు ఓటుతో ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీకి రావడం ప్రాథమిక విధి అని.. కానీ విపక్షనేత జగన్ మోహన్ రెడ్డి సహా వైకాపాకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు అసెం బ్లీని పూర్తిగా దూరంగా ఉంచటం దురదృష్ట కరమన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రి సవాల్ నేప థ్యంలో మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ప్రజల తరపున మాట్లాడటం, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించేందుకు అసెంబ్లీనే సరైన వేదిక అని. అలాంటి వేదికను వీరు గౌరవిం చకపోవడం వారిలో ప్రజాప్రతినిధిగా ఉండే కనీస నైతికత లేదని స్పష్టంగా చూపిస్తోం దన్నారు. హామీల అమలు సహా ఏ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సోషల్ మీడియాలో, సొంత పత్రికల్లో తప్పుడు ప్రచారాలు మాని వాటిపై మాట్లాడే ధైర్యం, వి?ష యం ఉంటే అసెంబ్లీ వేదికను ఉపయోగించుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు, పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు, బాబాయ్ వివేకా హత్య కేసు ఏ అంశంపై అయినా సభలో చర్చకు రావాలన్నారు . ఇప్పటికే అసెంబ్లీకి రాకుండా బయట గల్లీల్లో రాజకీయాలు చేసే వ్యక్తికి ప్రజలకు ఏమి చేయగలడని జగన్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తనను ప్రజలకు పాస్‌లు జారీ చేయడం కాదు, వారి తరపున సభలో హాజరై సమస్యలను మాట్లాడటం నిజమైన నాయకత్వ లక్షణమని చురకలు వేశారు. ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి గెలి పించింది సభలో వారి తరఫున గళం వినిపించాలని గానీ, పారిపోయే నాయకుల్ని చూడాలని కాదన్నారు. ఇకనైనా జగన్ సభకు రావాలని, అలాకాక మౌనంగా ఉంటే కూటమి ప్రభుత్వం మంచిపాలలను అంగీకరిస్తూ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. శాసనసభకు వచ్చి సమస్యలు లేవనెత్తడం, చర్చించడం ప్రతిపక్ష నేత ధర్మం అన్న జీవీ జగన్ దానిని కూడా పక్కనబెట్టి జగన్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులో గల హిందూ ఫార్మసి కళాశాల లోని ఐక్యూఏసి & అండ్ ఎన్ ఎస్ ఎస్ శాఖల సంయుక్తంగా ఆగష్టు 29,30,31 2 జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ప్రముఖ హాకీ క్రీడా కారుడు ధ్యాన్ చంద్ అంతర్జాతీయ హాకీ క్రీడా పోటీలలో పాల్గొని సాధించిన విజయాలను, ముఖ్య అతిథి గా విచ్చేసిన విశ్రాంత క్రీడా అధ్యాపకులు శ్రీవి. అమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల లో పాల్గొనడం వలన శారీరక, మానసిక వికాసానికి, ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ముఖ్య అతిథి అమ్మయ్య, గౌరవ అతిథి భాష్యం రామకృష్ణ యాజమాన్యం వారు శాలువా, మొమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఐక్యూఎసి డైరెక్టర్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ. రాజేష్ స్పోర్ట్స్ కోర్డినేటర్ డాక్టర్ పి. జవహర్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ జి. సదాశివరావు, జి. పూర్ణిమ, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి. హెచ్. అజిత్ బాబు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.